విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, జనవరి 2025

అధికారులందరూ క్రమశిక్షణతో పని చేయాలి

జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటీ జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లాలోని అధికారులందరూ క్రమశిక్షణతో పని చేయాలని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కౌమార సాధికారత మరియు బాల్య వివాహాల నివారణపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ శక్తి ,కిషోరి వికాసంలో భాగంగా అనంత బాలికల స్వీయ రక్షణా కార్యక్రమంలో జిల్లాలోని 100 పాఠశాలలో సుమారు 50 వేల మంది బాలికలు స్వయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత, ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను రెండో ఫేస్ ఈరోజు నుండి మొదలుపెట్టడం జరిగిందన్నారు. అందులో కౌమార బాలికలకు సంబంధించి యూనిసెఫ్ వారు రూపొందించి జిల్లాలకు పంపిన పుస్తకాలను ఇలాంటి అవగాహన కార్యక్రమాలలోని పిల్లలకు తెలియజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించి జూలై 2023 నుండి ప్రస్తుతం వరకు 544 కేసులు వచ్చాయని, వాటిలో 534 నిరోధించబడ్డాయని,10 కేసులలో ఎఫ్ఐఆర్ చేయడమైనదని, దీనికి సంబంధించి 28 మందిని బైండోవర్ చేయవలసి ఉండగా, 24 మందిని మాత్రమే బైండోవర్ చేశారని, మిగతా వారిని ఎందుకు చేయలేదని, వారిని త్వరితగతిన వారిని అదుపులోకి తీసుకోవాలని, అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విలేజ్ లెవెల్ చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను గ్రామస్థాయిలో 15 రోజుల లోపల ఐసిడిఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీనేజ్ వయసులో గర్భాధారణ జరగడం వలన జరిగే అనర్థాలను స్కూలు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎంఎహెచ్ఓ డా.ఈబి.దేవి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి సూర్య ప్రతాపరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ ఎసిడిఓ వనజాక్షి, డిపిఓ, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిషత్, ఎన్జీవోలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీకి వెళదాం.. సమస్యకు పరిష్కారం సాధిద్దాం..

విశాలాంధ్ర-డి.హీరేహాల్: మండలం హిరే హాల్ ప్రజలకు ఫ్లై ఓవర్ సమస్య పరిష్కారానికి ఎంపీలతో కలసి ఢిల్లీకి వెళతామని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. తప్పకుండా అక్కడ పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. డి.హీరేహాల్ మండల కేంద్రం మీదుగా వెళుతున్న 105 ఏ జాతీయ రహదారిపై నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ చాలా ఏళ్లుగా వివాదం రేపుతోంది. పట్టణాన్ని విడదీసేలా మట్టితో కాకుండా పిల్లర్ విధానం ద్వారా నిర్మించాలని గ్రామస్థులు పట్టుపడుతున్నారు. ఏ సమస్యపై బళ్ళారి ఎంపీ తుకారాం, భారత జాతీయ రహదారుల విభాగం అనంతపురం సర్కిల్ పిడి శిరీష్ గంగాధర్, రెవిన్యూ అధికారులు, టిడిపి నేతలు గ్రామస్థులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ వైకాపా పాలనలో అప్పటి పాలకులు ప్రజాదరణ పరిగణలోకి తీసుకోకపోవడం వల్లే సమస్య జటిలమైందని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ సమావేశములో ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి శ్రీరాములు సీఐ వేంకట రమణ దొడగట్ట రామంజిని తిప్పేస్వామి వాన్నూర్ స్వామి ఫోటో సీన భించే బసప్పా ఓబులపురం మహేశ్ బోయ నాగ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నార్పల: మండల కేంద్రంలోని స్థానిక శివాలయం వద్ద ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చి బట్టలు, కుక్కర్లు, సామాన్లు అమ్ముకునే వారి ఆటో షార్ట్ సర్క్యూట్ అయి పూర్తిగా కాలిపోవడంతో ఆటోలో ఉన్న సుమారు రెండు లక్షల మేర సామాగ్రి మొత్తం కాలిపోయింది. సుదూర ప్రాంతం నుండి జీవనోపాధి కోసం నార్పలకు వచ్చిన వలస వ్యాపారులకు ఇలా జరగడంతో పలువురు స్థానికులు వారి శక్తి మేరకు ఆర్థిక సహాయం అందచేస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఉదయం వాకింగ్ బ్యాచ్ సభ్యులు స్పందించి 21,500 రూపాయలను బాధితులకు ఆర్థిక సాయం అందచేశారు. వ్యాయామాలు చేస్తూ వారి ఆరోగ్యాన్ని వారు కాపాడుకోవడమే కాదు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి అని మానవ సేవే మాధవ సేవా అన్న గొప్ప ఆలోచన వారికి రావడం అభినందనీయమని, వాకర్లు చేసిన ఈ ఆర్థిక సహాయం పట్ల పలువురు స్థానికులు ప్రశంసిస్తున్నారు. బాధితులు వాకింగ్ బ్యాచ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ బ్యాచ్ సభ్యులు బేకరీ శేషు, కోళ్ల పీరా చికెన్ సెంటర్ నిర్వాహకులు జాఫర్, సురేష్, బయపురెడ్డి, సంజీవరెడ్డి, సయ్యద్ బాషా ఇలియాజ్, సలీం ఖాన్, టింకర్ భాషా, కుల్లాయప్ప, శంకర్ రెడ్డి (రెడ్డి జ్యువెలర్స్) తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు

విశాలాంధ్ర-గార్లదిన్నె: పోలీసు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-44 పై ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను తనిఖీ చేసిన పోలీసులు, ఆర్టీఏ అధికారులు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాలతో జాతీయ రహదారి మాసోత్సవాలు-2025లో భాగంగా ఈరోజు గార్లదిన్నె పోలీసులు, ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా జాతీయ రహదారి- 44 పై ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను సందర్శించారు. గార్లదిన్నె ఎస్సై గౌస్ ఎం.వి.ఐ సునీత ఆధ్వర్యంలో పోలీసు, ఆర్టీఏ సిబ్బంది తరిమెల క్రాస్, తలగాసిపల్లి బ్లాక్ స్పాట్స్‌ను చెక్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఆయా ప్రాంతాలలో చేపట్టాల్సిన అవసరమైన చర్యలను గుర్తించారు. సైన్ బోర్డులు, కాషన్ బోర్డులు, రోడ్ బేరియర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, క్యాట్ ఐస్, బ్లింకింగ్ స్టడ్స్, కన్వెక్స్ మిర్రర్ ...వీటిల్లో ఏవి అవసరమో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

కందులు కొనుగోలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. గురువారం ఉరవకొండ మార్కెట్ యార్డ్ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల ద్వారా రూ.7, 550కు కొనుగోలు చేస్తోందని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని మార్కెట్ యార్డులో కందులను రైతులు అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,ఆర్డీవో శ్రీనివాసులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా మేనేజర్ పెన్నేస్వరి, ఉరవకొండ తాహసిల్దార్ మహబూబ్బాషా,వ్యవసాయ, టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర - నార్పల : మండలం పరిధిలోని గూగూడు గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి అతని భార్యకి శివ జ్యోతి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. దంపతులు ఇద్దరు వారి ద్వి చక్ర వాహనంలో గూగూడు గ్రామం నుండి బయలుదేరి రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వారి స్వగ్రామమైన గూగూడు గ్రామానికి వెళ్లాలని వెళుతూ ఉండగా, దారి మధ్యలో ధర్మవరం టౌన్ సబ్ జైల్ పెట్రోల్ బంక్ వద్ద వెళుతూ ఉండగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై ఢీ కొనడంతో భార్య భర్తలకు గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వచ్చి చికిత్స అందించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జగన్మోహన్ రెడ్డిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పాడి పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రాప్తాడు : పాడి పశువుల పెంపకంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ సూచించారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. వి.ఎల్.ఓ పద్మావతి, ఏ.హెచ్.ఏలు ఉమాశంకర్, నరేష్, దివ్యశ్రీ, ఓఎస్ వరప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించండి

విశాలాంధ్ర - తాడిపత్రి : గ్రామ సభలలో ప్రజలు చెప్పే సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే జేసీ.అస్మిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని ఊరుచింతల, తలారిచెరువు, సజ్జలదిన్నె గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులు జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి పనులు కల్పించి కూలీలు వలసలు వెళ్ల కుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా గ్రామాలలో రోడ్లు, మురికి కాలవల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ భాష ఈఓఆర్డి వెంకటేష్ పంచాయతీరాజ్ ఏఈ సురేష్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ డిఈ రాంగోపాల్ రెడ్డి ఏఈ పాల్గొన్నారు.

పాఠశాల విలీనాన్ని రద్దు చేయండి

విశాలాంధ్ర-యాడికి: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ యాడికి 5 పాఠ శాల విలీనాన్ని రద్దు చేయాలని చౌడేశ్వరి కాలనీవాసు లు గురువారం మండల విద్యాశాఖ అధికారి కాసేప్పకు వినతిపత్రం ఇచ్చారు. గత 20 సంవత్సరముల నుండి పాఠశాల కొనసాగుతుందని గతంలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉండేదని గత ప్రభుత్వం పాఠశాల విలీనం చేస్తూ ఇక్కడ ఉండే మూడు, నాలుగు , ఐదవ తరగతులను జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విలీనం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాటాడుతూ గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు అన్నారు ప్రాథమిక పాఠశాలలో కాకుండా దూరంలో ఉన్న హై స్కూలుకు కేటాయించడంతో అక్కడికి వెళ్లలేక చాలామంది పిల్లలను ఇళ్ల వద్దే ఉంటున్నారని తెలిపారు ఒకటి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదవ నంబర్ ప్రభుత్వ పాఠశాల చైర్మన్ కాల్లూరి నాగరాజు, ప్రజా మానవ హక్కుల జిల్లా కార్యదర్శి గుండా నారాయణస్వామి, తాడిపత్రి బిజెపి కో కన్వీనర్ పొట్టే గంగాధర్, బిజెపి మండల అధ్యక్షుడు చింతా చౌడయ్య, కూన వెంకటస్వామి, మార్కయ్య, మురళి, వంకం నాగరాజు, స్వామి మోహన్, మరియు చౌడేశ్వరి కాలనీ, హాస్పిటల్ కాలనీ, చెన్నకేశవ స్వామి కాలనీ, ప్రజలు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: హంద్రీనీవా కాలువకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ పనులను వేగవంతంగా చేపట్టాలని అలాగే ప్రధాన కాలువను వెడల్పు చేసి ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకి కూడా సాగునీటిని అందించాలని సిపిఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేశవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామ సమీపంలో శిథిలావస్థకు చేరుకున్న డిస్ట్రిబ్యూటరీ కాల్వను కేశవరెడ్డితో పాటు పార్టీ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి జె.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నారాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ పనులు లైనింగ్ కాకుండా వెడల్పు చేసి జిల్లాకు అదనంగా నీటిని తీసుకురావాలన్నారు. హంద్రీనీవా కాలవ ద్వారా జిబిసి బ్రాంచ్ కెనాల్‌కు అధికారికంగా సాగునీరు విడుదల చేయాలి చెయ్యాలన్నారు. జి బి సి కాలువను కూడా ఆధునికరణ చేసి గుంతకల్లు, ఆలూరు రైతులు యొక్క చివరి భూములకు కూడా నీటిని అందే విధంగా చూడాలన్నారు. తుంగభద్ర డ్యాం నుండి నికర జలాలు వాడుకోవడానికి హెచ్ఎల్సి కాలువను అధినేకరణ చేసే పనులు వెంటనే చేపట్టాలన్నారు. తుంగభద్రా జలాశయం నుండి పీఏబీఆర్ డ్యాంకు 11 టీఎంసీలు నికర జలాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని మైక్రో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఉరవకొండ నియోజకవర్గం లోని 55 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను కష్టాలు తీర్చాలన్నారు. హంద్రీనీవా, హెచ్ ఎల్ సి, జిబిసి, కాలువల ఆధునికరణతో పాటు డిస్ట్రిబ్యూటరీ పనులు కూడా వెంటనే పూర్తి చేసి ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకి కూడా సాగునీటిని అందించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని నిధులు కేటాయించి వేగవంతంగా పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్,పార్టీ సీనియర్ నాయకులు పురిడీ తిప్పయ్య, యువజన సంఘం నాయకులు నవీన్ బాబు తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య..

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: నగర సమీపంలోని సోమల దొడ్డి పరిసర ప్రాంతంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న చరణ్ గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. కళాశాల భవనం నాలుగవంతస్తు పైనుంచి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సదరు విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కళాశాలలోని ఉపాధ్యాయుల వేధింపులకు తట్టుకో లేకనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి తెలిపారు. మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తప్పించాలని, కళాశాలను సీజ్ చేయాలని, కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ధర్నాలో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

అనంతపురం శివారులో సోమల్ దొడ్డి దగ్గర ఉన్నటువంటి నారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్ నందు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. బత్తలపల్లి మండలానికి చెందిన విద్యార్థి కళాశాలలోని మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు.ఈ మరణానికి కారణమైన నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నారాయణ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ ,ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృధ్వి ,బి సి ఎస్ సి ఎస్ టి మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్, యాదవ్ వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సిద్దు ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు సాకే హరి ఓసి విద్యార్థి సంఘం నాయకులు బుర్ర జయవర్ధన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో ఎ.జి. ప్రమీలమ్మ సొంత ఖర్చులతో 110 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను జిల్లా ఎస్టీయూ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగినది. అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయబడిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించిన ఉపాధ్యాయిని ప్రమీలమ్మను అనిల్ కుమార్ అభినందించారు. విద్యార్థులు బాగా చదవి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ బాబు, సుష్మలత ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర మునిసిపల్ కన్వీనర్ బి.ఫణిభూషణ్, ఎస్ టి యు సీనియర్ నాయకులు ఇఫ్తీకార్ అహ్మద్, ఎస్ టి యు నగర నాయకులు మురళీకృష్ణ, వన్నూరప్ప,ప్రభాకర్, సంజప్ప,మల్లికార్జున, శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పీఏబీఆర్ కుడి కాలువ నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: పీఏబీఆర్ కుడి కాలువకు నీటిని విడుదల చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను అనంతపురం జిల్లా పండ్ల తోట్ల సంఘం అధ్యక్షుడు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం. అనంత రాముడు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం కురిసిన వర్షాలు సకాలంలో రాక భూగర్భ జలాలు అడుగంటు పోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని. చివరి చెరువు వరకు నీటిని వదిలితో భూగర్భ జలాలు పునరుద్ధరణ. ప్రకృతి సంపదను సృష్టించి, రైతుల ఆకాంక్షలు నెరవేరు తున్నారు. ఈ కార్యక్రమంలో నారప్ప రెడ్డి, ఆనంద్, మురళీమోహన్, చౌదరి, ఎం పవన్ కుమార్, ఎం నాయుడు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుత్తి: గుత్తి పట్టణం ఫోర్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ ఐ హాస్పిటల్, లయన్ డాక్టర్ యం.విరుపాక్షి రెడ్డి విడిజి2 లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి 316జె సహకారంతో గురువారం గుత్తి పట్టణం స్థానిక విరుపాక్ష రెడ్డి ఫంక్షన్ హాలు నందు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. గుత్తి మండలం నలుమూలల నుంచి పెద్దఎత్తున రోగులు తరలివచ్చారు. ఇందులో మొత్తం 150మంది రోగులు నమోదు చేసుకోగా 42మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వీరిని బెంగళూరు శంకర్ ఐ కంటి హాస్పిటల్కి తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు చేసి సురక్షితంగా ఇంటికి పంపుతారు.. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న 10మందికి కళ్ళ అద్దాలు ఉచితంగా అందజేశారు..అనంతరం రోగులందరికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్ టి. శ్రీనివాసులు ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ గుత్తి, లయన్ వెంకప్ప ప్రెసిడెంట్ గుత్తి ఫోర్ట్ లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టిపెట్టండి : ఎంపీపీ

విశాలాంధ్ర - శెట్టూరు : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తీర్చి ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వసభ సమావేశానికి ప్రతి మండల అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఎంపీపీ సూచించారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించింది. సమస్యల పరిష్కారానికి మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు. మండల కేంద్రంలోని స్థానిక సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మిదేవి జడ్పీటీసీ మంజునాథ్, ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావ్, అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండల సమస్యల పైన అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీపీ లక్ష్మీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఈశ్వరయ్యశెట్టి వైస్ ఎంపీపీ చెవుల కృష్ణప్ప, ఎంపిటిసి నరసింహులు , సర్పంచులు విరుపాక్షి గౌడ్, ఈరన్న, మండల స్థాయి అధికారులు సురేంద్ర ప్రసాద్, ఎంఈఓ శ్రీధర్, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ నీరజ, డాక్టర్ సాయి తరుణ్, వ్యవసాయ అధికారి వాసుకి రాణి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యాడికి: పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయంగా సుమారు రూ.30 లక్షలు వెచ్చించిన అజూర్ పవర్ కంపెనీ యాజమాన్యానికి, వేములపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు గురువారం తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన గదులను ఏపీసీ సిబ్బంది ఎంఈవో కాశప్ప చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశప్ప, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది వేములపాడు, సర్పంచ్ ఓంకారమ్మ గ్రామస్తులు చుక్కలూరు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉంటారని పాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రామప్ప అన్నారు. కోకో కోల బెవరేజస్, పాస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బుక్కరాయసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రామప్ప మాట్లాడుతూ విద్యార్థినిలు భోజనం తినేముందు తిన్న తర్వాత కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. చేతివేళ్ల కున్న గోర్లను కత్తిరించుకోవాలని సూచించారు. ఆడపిల్లలు రుతు సమయంలో పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత అంశాలను పాఠశాల ఉపాధ్యాయనిలు వివరించారు. కోకో కోల బెవరెజస్ ఫౌండేషన్ వారు అందించిన విద్యార్థినుల వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడదరకుంటలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-కూడేరు : కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కడదరకుంట గ్రామం నందు పశు వైద్య శిబిరమును గురువారం ఏర్పాటు చేశారు గ్రామంలో పశువులు, గొర్రెల్లో, సీజన్లో వచ్చువ్యాధులు గాలికుంటు వివిధ రకాల రోగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయి నుండి క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంటముక్కల రమేష్ వడ్డే తిమ్మప్ప,మంగలి రామాంజనేయులు,గొల్ల లక్ష్మీదేవి, గ్రామ ప్రజలు రైతులు పశువుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిటాల రవి పేరు చిరస్మరణీయం

-నేడు జరిగే వర్ధంతికి తరలిరండి
-ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ పిలుపు

విశాలాంధ్ర-రాప్తాడు: శతాబ్దం గడిచినా పరిటాల రవి అనే పేరు ఈ ప్రాంతంలో ప్రతి ధ్వనిస్తూనే ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. నేడు వెంకటాపురంలో జరిగే రవి 20వ వర్ధంతి ఏర్పాట్లను గురువారం వారు పరిశీలించారు. ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి అభిమానులు తరలి రానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఎంత మంది వచ్చినా అందరికీ భోజనం అందేలా జాగ్రత్తలతోపాటు ముఖ్యంగా అభిమానులు, కార్యకర్తలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో భద్రత, వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా రావాలని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

నియామకాలలో పాలిటెక్నికల్ విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం టోరే టెక్స్ టైల్స్ సంస్థ చేపట్టిన ప్రాంగణ నియామకాలలో 11మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.జి ఎన్ ఎస్ వైభవ్ తెలిపారు. ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ చాటారన్నారు. ఎంపికైన విద్యార్థులు శ్రీ సిటీ, తిరుపతిలో జూనియర్ సపోర్టింగ్ ఇంజనీర్లుగా నియమిస్తారని, వార్షికాదాయం 2.09 లక్షలు ఉంటుందని అన్నారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ “పాలిటెక్నిక్ విద్యార్థులు బలమైన సాంకేతిక నైపుణ్యాలతో ముందుకు రావడమే, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను సన్నద్ధత చేయడంతోనే విజయ ఫలాలను సాధించారన్నారు. కళాశాల ట్రెజరర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ “ఎంపికైన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో కష్టపడి జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, సొసైటీ ప్రాంగణ నియా మకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, జనవరి 2025

ప్రేమ వ్యవహారంలో చట్ట ప్రకారం వ్యవహరిస్తాం

విశాలాంధ్ర - గోరంట్ల : మండలంలోని నార్సింపల్లి గ్రామంలో ఒక ప్రేమ వ్యవహారంలో జరిగిన సంఘటనపై చట్ట ప్రకారం వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ పెనుగొండ డిఎస్పి కార్యాలయంలో ఇరు కుటుంబాల వారితో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. దాడికి దారి తీసిన కారణాలను కూడా పోలీస్ అధికారులతో ఆరాదిశారు. గ్రామానికి చెందిన అమ్మాయి అబ్బాయిలు ప్రేమ వ్యవహారంలో మైనరైన అమ్మాయిని అబ్బాయి మూడు రోజుల క్రితం తీసుకొని వేరే ప్రాంతానికి వెళ్లారు. అమ్మాయి తరపున బంధువులు మరికొందరు గ్రామస్తులు వారి ఆచూకీ కనుక్కొని ఇద్దరినీ గ్రామానికి తీసుకొచ్చారు. అయితే అమ్మాయిని తీసుకెళ్లారన్న ఆక్రోషంతో అమ్మాయి బంధువులు కొందరు గ్రామస్తులు కలిసి అబ్బాయిని స్తంభానికి కట్టివేసి కొట్టడంతో పాటు మొహంపై పేడ నీళ్లు చల్లి చెప్పులతో దాడి చేశారన్న సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్‌గా పరిగణించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. వెంటనే పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి రెండు కుటుంబాల వారికి రక్షణ కల్పిస్తూ ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు, ప్రేమ వ్యవహారం గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్పీ గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఇరువురు బాధితులతో మాట్లాడి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు. మైనరైన అమ్మాయిని తీసుకెళ్లిన అబ్బాయిపై పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు, అబ్బాయి పై దాడి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని నమోదు చేసినట్లు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ తెలిపారు.

కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డును
కర్నూలులో ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ : జలసాధన సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కృష్ణరివర్ మేనేజ్మెంట్ బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని గురువారం, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌలీ, చేనేత శాఖ మంత్రి సవితమ్మని జలసాధన సమితి నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం2014లో సెక్షన్ 85 ప్రకారం కృష్ణానది యజమాన్య బోర్డు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సి ఉన్నది. బోర్డు ఇప్పటివరకు హైదరాబాదులోని ఉన్న 21.1.2025న జరిగిన కృష్ణ బోర్డు సమావేశంలో,బోర్డు విజయవాడకు తరలించడానికి కృష్ణానది బోర్డు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. కృష్ణా బోర్డు విజయవాడకు తరలిస్తే కృష్ణాజిల్లాలలో రాయలసీమకు అన్యాయం జరుగుతుందన్నారు. కృష్ణరివర్ మేనేజ్మెంట్ బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ,ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు, జలసాధన సమితి జిల్లా ప్రచార కార్యదర్శి జమీల్, సీపీఐ డివిజనల్ కార్యదర్శి కొండపల్లి శ్రీరాములు పట్టణ కార్యదర్శి వెంకటేశులు, రైతు కూలీ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లాఅధ్యక్షులు కాసింలు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రజాప్రతినిధులు మండల అధికారులు సమన్వయంతో అన్ని సమస్యలను పరిష్కరించుకొని చేయి చేయి కలిపి మండలాన్ని అభివృద్ధి లో నడిపిండానికి సమిష్టిగా కృషి చేద్దామని ఎంపిపి వెంకటరత్నమ్మ తెలిపారు. గురువారం ఉదయం వెలుగు కార్యాలయం మీటింగ్ హాల్లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంకు ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశులు మాట్లాడుతు సూర్యఘర్ పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలానికి కొండూరు, లేపాక్షి, కంచిసముద్రం ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎంపిటిసి ఆదినారాయణ మాట్లాడుతు జనన్న కాలనీల్లో ఖాళీగా వున్న ఇంటి స్థలాలను ఇల్లులేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని, ఉపాధి పథకం ద్వారా చెరువు కాలువలను అభివృద్ధి చేయాలన్నారు. తహసిల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతు మండలంలో రెండవ ఫేస్ కింద మానేపల్లిలో రీ సర్వే చేయడం జరుగుతుందని, మొటి ఫేస్ కింద మైదుగోళం, కొండూరు గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నట్టు తెలిపారు. వేసవిని దృష్టిలో వుంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆర్డబ్ల్యూస్ అధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఏఓ శ్రీలత, ఉద్యాన శాఖ అధికారి మహేష్, పలువురు ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్లు, గ్రామ, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై సమావేశం

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో 2025 - 26 సంవత్సరానికి గాను అభివృద్ధి ప్రణాళికలపై మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నటరాజు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను గుర్తించి దసలవారీగా వాటి పనులను నిర్వహించాలని సూచించారు. మొట్టమొదటిసారిగా డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి పైప్లైన్లు, వీటి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 15వ ఫైనాన్స్ నిధులతో ఈ పనులను నిర్వహించాలన్నారు. దసలవారీగా గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ పనులను అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని పెదబల్లి గ్రామంలో నిర్మిస్తున్న సోలార్ పనులను గురువారం అదే గ్రామానికి చెందిన మంజుల వెంకటరమణ అతని భార్య ప్రమీలతో కలిసి అడ్డుకున్నారు. సోలార్ నిర్మాణం చేస్తున్న భూమిలో తమకు నాలుగింటిలో ఒక భాగం రావాల్సివుందని,ఆ భూమిని తన సోదరుడు స్వాధీనం చేసుకుని సోలార్‌కు అమ్ముకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని మంజుల వెంకటరమణ అతని కుటుంబసభ్యులు పేర్కొన్నారు.కానీ సోలార్ నిర్మాణం చేపడుతున్న భూములకు పరిహారం అందించామని కాంట్రాక్టర్ హరీష్ రెడ్డి తెలిపారు.

ఘనంగా నేతాజీ 128వ జయంతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ముదిగుబ్బలో గురువారం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక బస్ షెల్టర్‌లో నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటరమణతో మండల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి ,సీపీఐ, కాంగ్రెస్, బిజెపి నాయకులు తుమ్మల మనోహర, చల్లా శ్రీనివా సులు,బాసినేని ప్రభాకర్ తదితరులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలు వేసి కేక్ కట్ చేసి అనంతరం సుభాష్ చంద్రబోస్ సేవలను కొనియాడారు.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. గురువారం పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మద్యం దుకాణాలను ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో ఉన్న స్టాక్ పరిశీలించి,కల్తీ మద్యం అడ్డుకట్ట వేయడం కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దుకాణదారులు నిబంధనలు పాటిస్తూ మద్యాన్ని అమ్మాలని సూచించారు.కప్పలబండ గ్రామంలో ఉన్న కల్లు దుకాణాలను ఎక్సైజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.దుకాణంలోని కల్లు క్వాలిటీని పరిశీలించారు. కల్లు దుకాణాల అమ్మకంలో ఉన్న నిబంధనలను నిర్వాహకులకు తెలియజేశారు. కల్తీకల్లు అడ్డుకట్ట వేయడానికి ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన కల్లునే విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనోహర్రాజు సిబ్బంది పాల్గొన్నారు.

చింతచెట్ల వేలంపాట..

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో మద్దనకుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు గురువారం చింత చెట్లపలసాయం వేలంపాటను ఈ ఓ ఆర్ డి నాగ ముని ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గోవిందప్ప, గ్రామ కార్యదర్శి జీవరత్నంసమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దనకుంట గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి 40 వేల రూపాయలకు చింత చెట్ల ఫల సాయం వేలంపాట ద్వారా దక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈరన్న, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, పంచాయతీ టీడీపీ కన్వీనర్ యంజారప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప, పుల్లికుంట రాజు ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను గురువారం జీసిడివో సంపూర్ణ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టిక,సిబ్బంది రికార్డులను,తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ మరియు ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి వారికి మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఓ రిహానా,రూప రాణి తదితరులు పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం మిన్న..
రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర - పెనుకొండ : వేగం కన్నా ప్రాణమే మిన్న అని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి సవితమ్మ తెలిపారు. రవాణా శాఖ అధికారుల సమక్షంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు,ఇందులో భాగంగ రోడ్డు భద్రతా వారోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏన్టిఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ వరకు మంత్రి సవిత, డిటీఓ కరుణసాగర్ రెడ్డి,సిఐ రాఘవన్ ,తో కలిసి ర్యాలీ నిర్వహించారు,దర్గా సర్కిల్ లో మానవ హారం నిర్వహించి,హెల్మెట్ లేకుండ వెళ్తున్న బైకిస్టుకి హెల్మెట్ తొడిగి,ప్రాణం విలువ తెలియజేసారు, మంత్రి,అనంతరం విద్యార్థులతో మాట్లాడుతు మీ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటపుడు జాగ్రత్తలు చెప్పాలని,త్రిబుల్ రైడ్,సీటు బెల్టు లేకుండా ప్రయాణం ప్రమాదమని హెచ్చరించాలన్నారు,అదే విధంగ మీ జన్మదినాలకు మీ తల్లిదండ్రులకు మీరు హెల్మెట్ బహుమతిగ ఇవ్వాలన్నారు, అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతు రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలవలన ఏన్నో ప్రాణాలు పోతున్నాయని,సెల్ ఫోన్ డ్రయివింగ్ చాలా ప్రమాదమని,ప్రతి ఒక్క వాహనదారుడు ఇది గమనించి మీ కుటుంబాలతో సంతోషంగ ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎంవిఐ జయశ్రీ,ఎఎంవిఐ ఉదయ్ కుమార్ నాయుడు,యస్ ఐ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్పెయిన్ బృందానికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-ధర్మవరం : స్పెయిన్ దేశస్తులు నిర్వహించిన పదవ అల్ట్రా మరాతాన్ రన్ కార్యక్రమానికి చిగిచెర్ల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆర్ టి టి సంస్థ ఆధ్వర్యంలో స్పెయిన్ దేశస్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం చిగిచెర్ల గ్రామం మీదుగా కొనసాగింది. ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ ప్రమీల ఏటిఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్తులు తప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ రన్‌లో స్పెయిన్ దేశస్తులు మన్నీలా నుంచి చికిచెర్ల ముష్టూరు మీదుగా బత్తలపల్లికి చేరుకున్నారు. తొలుత చిగిచెర్లలో మహిళలు విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్లేకార్డులు పట్టుకొని హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా స్పెయిన్ దేశస్తులు వెళ్లే రహదారి మార్గంలో రంగురంగుల ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరించి స్వాగతం పలుకుతూ వారికి నమస్కారాలు చేస్తూ కరచాలనముతో ముందుకు సాగడముతో ఈ రన్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో స్పెయిన్ దేశస్తులతో పాటు ఆర్డిటి సిబ్బంది, మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - ధర్మవరం : మండల వ్యవసాయ అధికారి ముస్తఫా నాగలూరు గ్రామంలో వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వేరుశనగ పంటలో మచ్చ తెగులు ఎక్కువ ఆశించినట్లు గుర్తించారు. అని లేత దశలో ఆకుమచ్చ ఆశించిన పైరుకు సాఫ్(కార్బండజిమ్ 12 శాతము ంమ్యాంకొజెబ్63 శాతము) రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి వేపిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే ముదురుదశలో ఉన్న వేరుశనగ పైరులో మచ్చ తెగులు నివారణ కోసం అజాక్సి స్ట్రోబిన్ 11 శాతంంటుబుకొనజోల్ 18.3 శాతము రెండు యం.యల్. లీటరు నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు. అలాగే పూత దశలో ఉన్న వేరుశనగ పంటకు 200 కేజీలు జిప్సం వేసుకోవాల్సిందిగా తెలియజేశారు. దీనివలన కాయ నాణ్యత పెరిగి నూనె శాతం వృద్ధి చెందుతుంది అని తెలిపారు. మద్దతు ధర రూ 7550/- లేదా మార్కెట్ ధరతో ప్రభుత్వం కందులు కొనుగోలు చేసే కార్యక్రమం జరుగుతోంది అని తెలిపారు. కంది సాగు చేసిన రైతులందరూ రైతు సేవ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకుడు సాయి చరిత్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - బుక్కపట్నం : నేటితరం యువతకు సుభాష్ చంద్రబోస్ జీవితం ఆదర్శమని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ తెలిపారు. గురువారం సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి మండల పరిధిలోని లింగప్ప గారి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,పాఠశాలలోని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రబోస్ చేసిన సేవలను కొనియాడుతూ దేశ రక్షణలో తనదైన పాత్ర వేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో నీటికరం విద్యార్థులు పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వపు పోటీలను పట్టణములోని సాంస్కృతిక మండలి లో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలురకు "ప్రపంచానికి భారతదేశం దిశా నిర్దేశం కావాలంటే ఏమి చేయాలి నీ సలహాలు సూచనలు"లేదా "యువశక్తి నిర్వీర్యం అవుతున్నది కారణాలు ఏవి పరిష్కారాలను విశదీకరించండి"అదేవిధంగా బాలికలకు"ప్రతి మహిళ ఒక ఝాన్సీ రాణి కావాలంటే నేటితరం యువతలో నింపాల్సిన పెంపొందాల్సిన భావాలు ఏవి"అన్న అంశాలపై భక్తుత్వపు పోటీలు ఉంటాయని తెలిపారు. కావున పాఠశాలలోని హెడ్మాస్టర్లు తమ తమ పాఠశాలల ద్వారా విద్యార్థులను పంపాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440929894 గాని 9059990925 గాని సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి, తెలిపారు. కొత్త చెరువులోనే సత్యసాయి కళ్యాణమండపంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులకు, మానవతా విలువలపై వ్యాసరచన పరీక్షలు సత్య సాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు. మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఇందులో పాల్గొన్న 60 మందికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశా లల్లో చదివే విద్యార్థులు తప్పనిసరిగా మానవతా విలువల గురించి తెలుసుకోవాలని సమాజ సేవలో పాల్పంచుకోవాలన్నారు.హెచ్ఎంలు వెంకటరమణ,వాణి భాయ్, నూర్జహాన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరత్నం, ఈశ్వరప్ప, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలో ఉన్నటువంటి ఆటోడ్రైవర్లు గాని, వ్యాను, టాక్స్ తదితరులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు రూరల్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు మోటర్ బైక్ రైడర్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ కచ్చితంగా వాహనములు నడుపు వారు హెల్మెట్/సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, తప్పకుండా యూనిఫారం ధరించి ఆటో నడపాలని తెలిపారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలను నడపరాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని వారు తెలిపారు. అట్లు నడిపిన యెడల జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏవిషయంలోనైనా ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. కావున డ్రైవర్ల అందరూ కూడా చట్టం యొక్క నియమ నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నిషేదించాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని శ్రీ బాలాజీ కళాశాలనందు గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఏ. వీరభద్రప్ప, ఎంఈవో గంగప్ప, టూ టౌన్ ఎస్ఐ. బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్. ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో కొంతమంది మత్తు పదార్థాలను యదేచ్ఛగా వాడుతుండడం వలన జీవితాలు పాడవుతున్నాయని, మత్తు పదార్థాలను నిషేధించడం వలన జీవితాలు బంగారమయంగా మార్చుకోవచ్చన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ బాల్యం- విద్యాభ్యాసం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.ఎస్ పి.ఓలు ప్రియాంక, శ్వేత, సుప్రియ,అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల వంటగదికి రేకుల షెడ్డు వితరణ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని వడ్డిపేట ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ డిసెంబర్ 7న ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ దృష్టికి స్థానిక ఉపాధ్యాయులు కిచెన్ షెడ్ నిర్మాణనికి సహకరించాలని కోరారు. టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ తో పాటు టిడిపి నాయకుడు ఉత్తమ నాయుడుతో కలసి సొంత నిధులతో వంటగదికి రేకుల షెడ్ పరిటాల రవీంద్ర 20 వ వర్ధంతి సందర్భంగా, పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం నిర్మించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, ఉపాధ్యాయులు డివి నాయుడు, రామంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొలసాని చంద్ర, గోనుగుంట్ల సూరి, చంద్ర సేన, సురేష్, రామ్మూర్తి,వెంకట రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య ఉద్యోగాల కల్పనే లోకేశ్ లక్ష్యం
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ..

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉద్యోగాలు కూడా కల్పించాల న్నదే టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని రాష్ట్ర బీసీ, సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి మంత్రి సవిత తెలిపారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను రాంపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీడబ్ల్యోని వెంటనే సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-కదిరి: ఏబిసిడబ్ల్యు బాలాజీని వెంటనే సస్పెండ్ చేయాలంటూ అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కదిరి డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్లో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా కదిరి డివిజన్ హాస్టల్లో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం వడ్డించకుండా కాసులకు కక్కుర్తి పడి నాశిరకమైన భోజనం పెడుతూ విద్యార్థుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. డివిజన్ అధికారి విచారణ పేరుతో వార్డెన్లతో నెల నెలా మామూలు పేరుతో వసూలు చేస్తున్నాడని,ఇదేంటని అడిగితే వార్డెన్లను, వర్కర్లను కులం పేరుతో దూషిస్తూన్నారన్నారు. వార్డెన్ల మధ్య విభేదాలు సృష్టిస్తూ నల్లచెరువు హాల్ వార్డెన్ లక్ష్మీనారాయణ వేనకేసుక రావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, మహేంద్ర రాజు,చంద్ర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ఎంతో దోహద పడిందని, గత వైసీపీ ప్రభుత్వం యువగళం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటిని అన్నింటిని తిప్పి కొట్టి తన లక్ష్యాన్ని నెరవేర్చుకుని తిరిగి టీడీపీకి ఆంధ్రప్రదేశ్‌లో పూర్వ వైభవం తెచ్చిన ఘనత నారా లోకేష్ గారికే దక్కుతుందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్ జూనియర్ బాలికల హాకీ జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 25వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు ధర్మవరం హైస్కూల్ గ్రౌండ్ నందు శ్రీ సత్యసాయి జిల్లా సబ్ జూనియర్ బాలికల హాకీ జట్ల ఎంపిక పోటీలు జరుగునని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ శ్రీసత్య సాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ ఇక్కడ ఎంపికైన సబ్ జూనియర్ బాలికల జట్టు ,హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జనవరి 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు అనంతపురం ఆర్‌డీటీ క్రీడా మైదానంలో జరుగు రాష్ట్ర స్థాయి బాలికల సబ్ జూనియర్ హాకీ పోటీలలో పాల్గొంటుందన్నారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనబోవుసబ్ జూనియర్ క్రీడాకారులు 01-01-2009 తరువాత జన్మించి ఉండాలని, క్రీడాకారులు తమవెంట ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలియజేసారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాగి పంట సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - అగళి : స్థానిక సింగల్ విండో కార్యాలయంలో గురువారం మండలంలోని రైతులకు రాగి పంట సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఈఓ భోజన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా రాగి పంట సాగును విస్తీర్ణం పెంచుకోవాలని రైతులు పండించిన రాగి పంటను ప్రభుత్వమే ఒక క్వింటాలుకు 4290 రూపాయల తో కొనుగోలు చేస్తోందని కావున రైతులు పండించిన రాగులను సింగల్ విండో కార్యాలయంలో విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, సీఈవో భోజన్న, రైతులు బాల్య నాయక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 24, జనవరి 2025

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: సీఎం సహాయ నిధి నుంచి ధర్మ తేజ అనే లబ్ధిదారునికి మంజూ రైన రూ.1,64,273 చెక్కును రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల చేతికి అందజేశారు.

ఘనంగా సుభాస్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థుల మధ్య సుభాస్ చంద్రబోస్ గారి128 జయంతిని వైభవంగా ఎన్. ఎస్. ఎస్. కో-ఆర్డినేటర్ బి.గోపాల్ నాయక్ అధ్వర్యంలో జరుపుకున్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్.. డా.కె.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటుచేశారు అది తెలిపారు. భారతీయుల ఆశయ సాధన కోసం నిర్విరామంగాపోరాటం చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. చిట్టెమ్మ, డా.ఎన్ షమీవుల్లా డా. బి. గోపాల్ నాయక్, ఎ.కిరణ్ కుమార్, ఎస్.పావని,యం. భువనేశ్వరి ,కె. స్వామి, యం. పుష్పావతి బి.ఆనంద్, యం సరస్వతి, బి.ఆనంద్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుడు "నేతాజీ " సుభాష్ చంద్రబోస్ 128వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ "మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తాను" అనే నినాదంతో యుద్ధఖైదీలను మరియు తోటకూలీలను ఉత్తేజపరచి "భారత జాతీయ సైన్యం" "ఇండియన్ ఫార్వార్డ్ బ్లాక్ "ను స్థాపించి ఆంగ్లేయులను దీటుగా ఎదుర్కొన్న గొప్ప ధైర్యశాలి గాంధీ గారి సిద్ధాంతాలతో విభేదించినా, జర్మనీ (హిట్లర్) ,జపాన్ వంటి దేశాలను భారత దేశ స్వాతంత్ర్య సాధనకు మద్దతు కూడబలికి దౌత్య సంబంధాలు మెరుగు పడడానికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులకు వివరించారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఆర్మీ సురేంద్ర, రిటైర్డ్ ఆర్మీ లక్ష్మీనారాయణ హాజరైయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు, స్వాతంత్రోద్యమంలో ఆయన కృషి, ఇండియన్ హింద్ ఫౌజ్ ఏర్పాటు, తదనంతర పరిణామాల గురించి మననం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్, ఎన్సిసి అధికారి రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విధేయునుకే పట్టం..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలము రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా, హీరేహాళ్ కు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు తొండ వెంకటేశులు నూతనంగా నియమించితొండ వెంకటేశులు వైసీపీ పార్టీకి వీర విధేయుడుగా, పార్టీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, ప్రజాదరణ కలిగిన నాయకుడిగా, కావడంతో బీసీ సెల్ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడుగా వైసీపీ అధిష్టానం నియమించింది. అనంతరం వెంకటేశులు మాట్లాడుతూ పార్టీ తనకు సముచిత స్థానం కల్పించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించేందుకు కృషిచేసిన వైసీపీ అధినాయకత్వానికి, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటా లేప్రసి సర్వే

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని గురువారం హిరేహల్ 2 సచివాలయం నందు ఇంటింటా లెప్రసీ సర్వే కార్యక్రమం ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వచించారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ మరియు డిపిఎంఓ నీలకంఠ మరియు ఎంఎల్‌హెచ్‌పి జవహరి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి ఆక్సిడెంట్ కేసు వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జిల్లాలో గుర్తించబడిన ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్‌కు, డేటా ఎంటర్ ఆపరేటర్స్‌కు "ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ " కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ సోమలా నాయక్ శిక్షణ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న ఆసుపత్రుల డాక్టర్స్ యాక్సిడెంట్‌లో గాయపడి ఆసుపత్రికి వచ్చిన ప్రతి వ్యక్తిని అడ్మిట్ చేసుకొని వారి పరిధిలో ఉన్న వైద్యం అందించాలన్నారు. అవసరాన్ని బట్టి మెరుగైన వైద్యం కోసం అన్ని వసతులు ఉన్న ఆసుపత్రులకు రెఫర్ చేయాలని, ఆక్సిడెంట్‌కి గురైన వారి యొక్క పూర్తి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సోమ్లా నాయక్ విధివిధానాలు, ఆసుపత్రిలో అమలుపరచవలసిన అన్ని ప్రోటోకాల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డెమో త్యాగరాజ్, ఆరోగ్య భోధన అధికారి గంగాధర్, హెల్త్ ఏడుటర్ వెంకటేష్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి ,శ్రీకాంత్ వివిధ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి : రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు, డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని అనంతపురం జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు డ్రైవర్లకు సూచించారు. గురువారం మండలంలోని భోగసముద్రం గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు, డ్రైవర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు పాల్గొన్నారు. మొదటగా డ్రైవర్లకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డుపై వెళ్లే సమయంలో తమ కుటుంబీకులను, ఎదురుగా వచ్చే వాహనా డ్రైవర్ల కుటుంబీకులను గుర్తుంచుకొని వాహనాలను నడపాలన్నారు. మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపరాదని తదితర రోడ్డు భద్రతపై, హిట్ అండ్ రన్ కేసుల్లో కాంపెన్సేషన్ స్కీమ్ గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం తాడిపత్రి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, రాజగోపాల్ లు డ్రైవర్ల, ట్రాన్స్పోర్టర్లతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ ప్రతినిధులు అడ్మిన్ హెడ్ అంజన్ ప్రకాష్, లాజిస్టిక్ హెడ్ చంద్రకాంత్ కంపెనీ డాక్టర్లు పాల్గన్నారు.

సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో అందరూ నడవాలి

విశాలాంధ్ర - ధర్మవరం : నేతాజీ సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో యువతతో పాటు అందరూ నడవాలని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్, హెడ్మాస్టర్ సివి శేషు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా వారు నివాళులర్పించారు. అనంతరం సివి శేషు మాట్లాడుతూ శుభాష్ అని, మాతృభూమి దాస్య శృంకలాలను తుంచ దానికి ఆనాటి అత్యున్నత సర్వీస్ అయినా ఐపీఎస్ ను తృణప్రాయంగా చదివించిన ఘనుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో లైన్ మాన్ మృతి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కురసంగనపల్లి గ్రామ సమీపంలో ఓ రైతు పొలంలో గురువారం ఉదయం రామనపల్లి లైన్ మాన్ శివకుమార్ (46) విద్యుత్ ఘాతంతో గురువారం మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎగ్బి ఫీజు వేయడానికి స్తంభం పైకెక్కిన లైన్ మాన్ పనులు చేసేందుకు తీగలు పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై స్తంభం పైనే మృతి చెందారు.కురసంగనపల్లి గ్రామంలోని నగేష్ పొలంలో ట్రాన్స్ఫార్మర్‌కు కనెక్షన్ ఇచ్చిన ఎగ్బి పీజ్ తెగిపోవడం తో దానిని మరమ్మత్తు చేసే క్రమంలో గురువారం ఉదయం 9:30 గంటల సమయంలో ఎల్సి తీసుకొని లైన్ మాన్ శివకుమార్ స్తంభం ఎక్కి తీగలను పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. శివకుమార్ గ్యారగొండనాహళ్లి పీడర్ లో ఎల్ సి తీసుకొని దొక్కలపల్లి ఫీడర్ లోని ట్రాన్స్ఫార్మర్ ను ఎక్కి మారమ్మత్తు చేయడం తోనే సదరు లైన్మెన్ మృతి చెందారని అధికారులు తెలియజేస్తున్నారు. కాని స్థంభం ఎక్కెటప్పుడు కరెంటు సరఫరా లేదని గమనించాకే లైన్ మాన్ స్థంభం ఎక్కి ఎగ్బి ఫీజు వేయడానికి ప్రయత్నించాడని సదరు రైతు నాగేష్ తెలిపారు. అక్కడికి చేరుకొన్న రైతులు రామనపల్లి సబ్ స్టేషన్ లో పని చేసే ఆపరేటర్‌లు బాధ్యతార హితంగా విధులు నిర్వహించి నిర్లక్ష్యం చేయడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులను నిలదీశారు. సత్వరమే విచారణ చేపట్టి లైన్ మాన్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్ పై వున్నా మృతదేహన్ని పోస్ట్ మార్టంకి తరలించడానికి అధికారులు ప్రయత్నించగా రైతులు బంధువులు అడ్డుతగిలారు. ఎడి నాగన్న ఎస్ఐ వీరేష్ ఎఎస్ఐ బషీర్ ఎ ఇ నాగరాజు యాదవ్‌లు వారితో మాట్లాడి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌లను త్వరితగతినా అందేలా చూస్తామని కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మృతుని భార్య మాలతి ఆపరేటర్ రాకేష్ నిర్లక్ష్యం కారణంగానే తన భర్త శివకుమార్ మృతి చెందాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వీరేష్ తెలిపారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అక్కడికి వివిధ ప్రాంతంల నుంచి ఎ ఇ లు నిజాముద్దీన్, సంజీవరాయప్ప సిద్దేశ్వర మహేష్ మహీంద్రా లైన్ ఇన్స్పెక్టర్ లు లైన్ మాన్ లు పాల్గొన్నారు. మృతునికి భార్య మాలతి తోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.లైన్ మాన్ శివకుమార్ మృతి తో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. ఇంటి కి పెద్ద దిక్కు కోల్పోవడం తో వారి ఆర్తనాదాలు మిన్నంటాయి.

విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు విడపనకల్లు మండలం హావళిగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉరవకొండ రూరల్ సిఐ చిన్నగౌస్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం యాంటీ డ్రగ్ అవేర్నెస్ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో సైబర్ మోసాల పట్ల అవగాహన ముఖ్యమని పలు సైబర్ మోసాల గురించి చైతన్యం చేశారు. అనంతరం పాల్తూరు ఎస్సై మురారి ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాల పట్ల అవగాహన చేసే క్యాలెండర్లను పాఠశాలలో ప్రదర్శింపజేసి అందజేశారు.

ఆశ కార్యకర్త మృతికి సిఐటియూ నివాళి

విశాలాంధ్ర - శెట్టూరు : మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త దుర్గమ్మ రాత్రి మృతి చందిన విషయం తెలుకున్న సిఐటియూ నాయకులు చిన్నంపల్లిలో దుర్గమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న దుర్గమ్మ మృతి చెందడం చాలా భాదకరం ప్రభుత్వం వారి కుటుంబం ఒకరికి ఉద్యోగం కల్పించి ప్రభుత్వం అన్నివాదాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాధవ, సిఐటియూ నాయకులు రంగనాథ్, ఆశ యూనియన్ నాయకులు సరోజమ్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ-డి.హీరేహాళ్: మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ పవిత్ర ఆధ్వర్యంలోఏర్పాటు చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని సజావుగా సమావేశాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాసనాయక్, బలరాం, మాజీ కన్వీనర్ వాన్నూరు స్వామి, రావు, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జేఎన్టీయూఅనంతపురము ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో డిశంబర్-2025 నెలలో నిర్వహించిన బీ.టెక్ ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్23) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల పలితాలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పీ.చెన్నారెడ్డి విడుదల చేశారు. విద్యార్థులు వారి పరీక్షపలితాలను కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర, డిప్యూటీ కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ డి.లలిత కుమారి, లు ఆచార్య భువన విజయ, కే.ఎఫ్. భారతి, మాధవి, డా యం.రామ శేఖర రెడ్డి, కళ్యాణ్ కుమార్, కళ్యాణి రాధ, జి.మమత, అజిత, జరీన పాల్గొన్నారు.

ఘనంగా 128వ నేతాజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో 128వ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల నాయకులు విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం వక్తులు మాట్లాడుతూ గుత్తి డీజిల్ షెడ్ సౌజన్యంతో గుత్తి శాఖ రైల్వేసంఘ్ సెక్రటరీ సుభాష్ చొరవతో 128వ నేతాజీ సుభాష్ జయంతి సందర్భంగా నేతాజీ విగ్రహం వద్ద ఇనుప మెట్ల వంతెనను ఏర్పాటుకు కృషి చేసినందుకు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు రామాంజనేయులు, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్, జవివే సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, గుత్తి కోటగైడ్ రమేష్, ఉపాధ్యాయులు సీతానంద, నాగరాజు దేశాయ్, సుకుర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతను కలిసిన అనుబంధ విభాగాల అధ్యక్షులు

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నియామకాలు కొనసాగుతున్నాయి. తాజాగా వైయస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కసిరెడ్డి కేశవరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కైలాష్, అంగన్వాడీ విభాగం అధ్యక్షులు లావణ్య, దివ్యంగుల విభాగం అధ్యక్షులు ఎస్.కే. కాలేష్ లు గురువారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెల్తూ, పార్టీ బలోపేతంకు కృషి చేయాలని సూచించారు.

జనరేటివ్ ఏఐ టూల్స్‌తో ఆవిష్కరణలు

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: జనరేటివ్ ఏఐ టూల్స్ తో ఆవిష్కరణలు నాంది పలుకుతాయని ఎన్ఐటి వరంగల్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కె.రవికిషోర్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ఇన్స్టిట్యూషన్ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ తో కలిసి, "ఇన్నోవేట్ విత్ జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ టూల్స్ ఎ కెయెన్ఐఎంఈ బేస్డ్ అప్రోచ్ అను అంశం పై ఎక్స్పర్ట్ టాక్‌ను నిర్వహించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ టూల్స్ పరివర్తన సామర్థ్యాన్ని,పరిశ్రమలలో వాటి అనువర్తనా లను పరిశీలించారు. ఆగమనం పరిశ్రమలలో ఆవిష్కరణల దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చింది, భవిష్యత్తుకు తెలివైన పరిష్కారాలను సృష్టించడానికి వీలు కల్పించింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం పాల్గొన్నారు.

బీఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో డిశంబర్ నెలలలో నిర్వహించిన పరీక్షలు బి.ఫార్మసీ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ, మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ, మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) , (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగ ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం.అంకారావు, డాక్టర్ ఎస్. శ్రీధర్ పాల్గొన్నారు.పరీక్షా పలితాలను జెఎన్టియు వెబ్ సైట్‌లో ఉంచామని తెలిపారు.

మహిళా విభాగం అధ్యక్షురాలుగా బిందె వరలక్ష్మి

విశాలాంధ్ర-గుత్తి : పట్టణానికి చెందిన వైయస్సార్సీపి మహిళ నాయకురాలు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిందె వరలక్ష్మి కు గుంతకల్ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలిగా బిందె వరలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు రంగనాయకులు, జిఎం భాషా, సాల్మన్ రాజు, షేక్షావలి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిందె వరలక్ష్మి స్వగృహంనకు వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

నేతాజీ విగ్రహానికి నివాళ్లర్పించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : భారత దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్య పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్ అని జననమే తప్ప మరణం లేని మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి సవిత పోరాటం అన్నది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లే అన్నారు. సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం అంటే బ్రతిమాలి తీసుకునే భిక్ష కాదు పోరాడి సాధించుకునే హక్కంటూ నినదించి బ్రిటిషు వారిని వణికించిన ధీరుడు నేతాజీఅని తెలియచేసిన మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల క్షేమం కోరేది టీడీపీనే : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలో గురువారం రైతులకు 25 కేవిఎ 92 ట్రాన్స్ ఫార్మర్‌లు పంపిణి చేసారు. మంత్రి సవిత,ఈ సందర్భంగ మంత్రి మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం రైతుల మొటార్లకు మీటర్లు పెడుతామని ఇబ్బంది పెట్టిందని,రైతులకు ఏనాడు ఆసరాగ వైసిపి నిలబడ లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు కోండంత ఆండగ చంద్రబాబు నిలబడ్డారన్నారు,ఇంత తక్కువ కాలంలో రైతులకు ఏకంగ 92 ట్రాన్స్ ఫార్మర్లు అందించిన ఘనత తేదేపాదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ భూపతి ఈఈ పూట్టపర్తి శివరాం, పెనుకోండ డిఈఈ శేషగిరీరావు, హిందుపురం రూరల్ డీఈఈ జ్యోత్సన, పెనుకోండ ఏఈ నారాయణస్వామి, సోమందేపల్లి పరమేశ్వరరెడ్డి, రోద్దం శ్రీనివాసమూర్తి, పరిగి సంజీవయ్య, గోరంట్ల బాలకృష్ణ నాయక్ పాల్గోన్నారు.

ఆర్థిక అభివృద్ధిలో ఇల్లాలి పాత్ర చాలా ప్రాముఖ్యం

విశాలాంధ్ర - నంబులపూలకుంట : ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జనార్ధన్ గౌడ్, సూపర్వైజర్ సుధాకర్ యాదవ్ తెలిపారు. స్వయం సహాయక గ్రూపు మహిళలకు సాయంత్రం పూట ప్రభుత్వం ఉచిత విద్య నేర్పి స్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం వెలుగు కార్యాలయం నందు ఉల్లాస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాలలో ఉండి ఇప్పటికీ చదువు నేర్చుకొని మహిళలకు ఉల్లాస్ విద్య ద్వారా అక్షరాస్యులు కావాలని పొదుపు సంఘాల మహిళలకు తెలియజేశారు. ఇల్లాలు విద్యావంతులైతే ఇంటితో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో ఇల్లాలి పాత్ర చాలా ముఖ్యమని తెలియజేశారు. ప్రతి ఒక్క మహిళ విద్యను నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. మండలంలో మొదటి విడతగా 1650 మందిని అక్షరాస్యులను చేయడమే లక్ష్యమని సభ్యులకు తెలియజేశారు. ఈఓఆర్‌డి మాధవరెడ్డి మాట్లాడుతూ బ్యాంకులకు వెళ్లేటప్పుడు నగదు లావాదేవీలు చేసేటప్పుడు మహిళలకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏపి ఎం వెంకటనారాయణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల పట్ల పొదుపు సంఘాల మహిళలు అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని తెలిపారు. ఇవి అన్ని తెలియాలంటే ముఖ్యంగా అక్షరాస్యత ఆవశ్యకత ఎంతైనా ఉంది కాబట్టి పొదుపు సంఘం లో ఉన్న ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యులు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తనిఖీ



విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని పి బ్యాడిగేర ఆగలి రాగె లింగనహళ్లి రైతు సేవా కేంద్ర పరిదిలో జరుగుతున్నా ఈ పంట నమోదును గురువారం వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ పరిశీలించారు. రైతులు ఏ పంటలు వేసి నారు సర్వే నెంబరు ఎకరాలు పంట వేసినారా అని క్షేత్ర సందర్శన చేసారు. పంట సాగు చేసిన రైతులు ఇంకా ఎవరైనా ను ఈ పంట నమోదు చేయకుంటే వెంటనే తమ తమ రైతు సేవ కేంద్ర అధికారులను సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ ఏ రామచంద్ర, విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఎంజిఎం హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.